క్లుప్తంగా

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు

రామడుగు: పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించారు. సుద్దగోని శ్రీజవర్షణి 9.8, సుద్దగోని శివాని, మామిడిపల్లి భవాణి 9.7, ఔషదం సాత్విక 9.5, బత్తిని లిఖితశ్రీ 9.3, బత్తిని వినయ్‌కుమార్ 9.0 జీపీఏ సాధించారని హెచ్ఎం జీపీవీ రంగనాథశర్మ తెలిపారు. పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులకు పరీక్ష హాజరుకాగా వందశాతం ఉత్తీర్ణత నమోదైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతుల నాగేందర్, అవదూత శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, రవీందర్, నల్లగొండయ్య, శంకర్ పాల్గొన్నారు.

హోం పోలింగ్



ఓటు వేస్తున్న దివ్యాంగుడు నరేశ్

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని ఓటర్ల ఇళ్ల వద్దకు శుక్రవారం పోలింగ్ అధికారులు చేరుకొని వారితో ఓటు వేయించారు. పీవో రమేశ్ ఆధ్వర్యంలో మండలంలో 20 మంది ఓటర్లను గుర్తించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి అందజేసిన జాబితా ప్రకారంగా ఓట్లు వేయించామని రమేశ్ తెలిపారు. వెదిర గ్రామంలో వికలాంగుడు బండారి నరేశ్‌తో అధికారులు ఓటు వేయించారు.

మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న అసిస్టెంట్ మేనేజర్

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన కసిరెడ్డి కరుణాకర్‌రెడ్డి(49) నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు వెల్ది గ్రామంలోని యూబీఐ బ్యాంకులో ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా చేసుకున్నాడు. మృతుడి కుటుంబానికి ప్రమాదబీమా రూ.రెండు లక్షల చెక్కును శుక్రవారం అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ సాయిశివ అందజేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది కృష్ణకాంత్, దివ్య, మునిప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం



పీఈటీ శ్రీనివాస్‌తో విద్యార్థులు

మానకొండూర్: మండలంలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా క్రీడా సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని శనివారం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 31 వరకు శిబిరం నిర్వహిస్తామని, ఆసక్తి గల బాలబాలికలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయానికి రూ.10 వేల విరాళం



విరాళం అందిస్తున్న రాజయ్యలచ్చవ్వ

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన కల్లెపల్లి రాజయ్యలచ్చవ్వ కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం గ్రామంలోని శ్రీమానసాదేవి ఆలయానికి రూ.10 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయి శర్మ, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



గంగాధర: మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్ రోజారాణి



తిమ్మాపూర్: మాట్లాడుతున్న డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీవో సబిత, తదితరులు

గంగాధర: పోషకాహారం తీసుకుంటే గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక అన్నారు. మండలంలోని ఒద్యారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా ఉండటానికి ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, బెల్లం, పల్లీలు, నువ్వులు, ఖర్జూర, బీట్‌రూట్, క్యారెట్ తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి టీచర్ రోజారాణి,ఆయమ్మలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని నల్లగొండ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీవో సబిత, సూపర్‌వైజర్ పద్మ, పోషణ్‌అభియాన్ డీపీఏ రోమీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, బాల్య వివాహాలు, మహిళా సాధికారత, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర అంశాలపై ఐసీడీఎస్ చైల్డ్ హెల్ప్‌లైన్ ఇన్‌చార్జి సంపత్, లీగల్ అడ్వకేట్లు సంధ్య, శ్రీలత చర్చించారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు రాజాదేవి, వనిత, అంజలి, నిర్మల, హెల్త్ సిబ్బంది వీవో సభ్యులు తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



కొక్కెరకుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం



ఉపాధి కూలీలతో ఎమ్మెల్యే సత్యనారాయణ

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- 'ఉపాధి' పని చేసిన ఎమ్మెల్యే 'కవ్వంపల్లి'

రామడుగు: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని, ఆగస్టు 15వ తేదీలోపు రెండు లక్షల రుణమాఫీతో పాటు అన్నిహామీలు అమలవుతాయన్నారు. కార్యక్రమలో ఎంపీపీ హరీశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ఎస్సీ డిపార్టుమెంట్ రాష్ట్ర కన్వీనర్ రాజమల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వెలిచాల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు గోశెట్టి సత్యం, పాషా, సాజిద్, గౌస్‌ఖాన్,ఎ.శ్రీనివాస్, కె.శంకర్, సుదర్శన్, నారాయణ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాజేందర్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొత్తగట్టు గ్రామంలో ఉపాధి కూలీలను అభ్యర్థించారు. ధర్మారం, అంబాల్‌పూర్, ఆముదాలపల్లి, లింగాపూర్ తదితర గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో కిష్టయ్య, ఎల్లయ్య, సంపత్, తిరుపతి, రాజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరించారు. రాజేందర్‌రావును ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం కూలీలతో కలిసి పనిచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్.గౌడ్, మాజీ సర్పంచ్ కొండయ్య, ఎంపీటీసీ రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, యువజన నాయకులు మొహమ్మద్ ఆసిఫ్, పాషా, సంపత్, మోహన్, అనిల్, బుడిగె మోహన్, మనోజ్, అజయ్, స్వామి, నాయకులు పాల్గొన్నారు

పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే

మానకొండూర్ రూరల్: మండలంలోని వేగురుపల్లిలో శుక్రవారం పెద్దమ్మతల్లి పట్నాలు, బోనాల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

బీఆర్‌ఎస్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



సైదాపూర్: ప్రచారం చేస్తున్న హర్షిణి

గంగాధర: మండలంలోని మధురానగర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించే బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ రోడ్‌షోకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ వినోద్‌కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

హుజూరాబాద్‌రూరల్: బోయినపల్లి వినోదకుమార్‌కు ఓటేసి గెలిపించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, హుజూరాబాద్ పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, నాయకులు మండలంలోని సిర్సపల్లి గ్రామం రాజన్న చెరువులో ఉపాధి కూలీలను కోరారు. నాయకులు పోల్సాని రామారావు, మన్యాల రాధమ్మ, వెంకట్రావ్, జనగు రాజు, లింగారెడ్డి,ఎడ్ల బక్కయ్య రవీందర్‌రావు, ఆకునూరి నవీన్, నిఖిల్‌రావు తదితరులు ఉన్నారు.

సైదాపూర్: మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా కోడలు హర్షిణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వీధుల్లో తిరుగుతూ, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. వెంట ఎంపీపీ ప్రబాకర్‌రెడ్డి, బిల్లా వెంకటరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

చొప్పదండి: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బీఆర్‌ఎస్ నాయకుడు ఎండీ షఫీక్ రహమాన్‌పాషా శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ నాయకులు తోడేటి డేవిడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, ముద్దం మహేశ్‌గౌడ్, మునిగాల చందుగౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, పాకాల నారాయణగౌడ్, బైరగోని ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని పలువురు మాజీ సర్పంచులు వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పాపక్కపల్లి కాట్‌మండి మహేందర్, శంభునిపల్లి మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, తనుగుల చిలుముల వసంతరామస్వామి, శాయంపేట భద్రయ్య, సీనియర్ నాయకులు మాధవరావు, లింగారావులు పార్టీలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు, కార్యకర్తలున్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వొడితల ప్రణవ్ నివాసంలో చెల్పూర్ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో మాజీ జెడ్పీటీసీ మొలుగూరి సరోజన ప్రభాకర్ దంపతులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ అబ్జు,మాజీ ఎంపీటీసీ జయపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గెలుపు కోసం కష్టపడి పని చేయాలి

గంగాధర: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శుక్రవారం బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో కాషాయా కండువా కప్పుకున్నారు. కేంద్రంలో మోదీ పాలన కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు.

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన పలు కుల సంఘాల నాయకులు బీజేపీలో చేరగా బండి సంజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బలపాక సాగర్, తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు మట్టేల బాబు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎన్నం సంతోష్, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కంది సంపత్, పలువురు బీజేపీలో చేరారు.

మానకొండూర్‌రూరల్: బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో వైస్‌ఎంపీపీ గోపు మధుసూధన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరారు. బండి సంజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గోపు లక్ష్మారెడ్డి, గౌడసంఘం డైరెక్టర్ రమేశ్, సురేశ్, సాయిరెడ్డి, సందీప్, ప్రశాంత్, రాజశేఖర్‌తో కాషాయా తీర్థం పుచ్చుకున్నారు.

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లిలో బండి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఎండల తీవ్రత కారణంగా కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశామని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మహిపాల్, వెంకటరమణారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

కేశవపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో రూ. 3,360 మద్యం పట్టుకున్నట్లు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బెల్టుషాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం మండల కేంద్రంలోని వైన్‌షాపు నుంచి మద్యం కొనుగోలు చేసి తీసుకవెళ్తుండగా మార్గమధ్యలో తనిఖీ చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని, అతడిపై కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘణపూర్‌లో ...

సైదాపూర్: మండలంలోని ఘణపూర్‌లో అక్రమ మద్యం బాటిళ్లను శుక్రవారం స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, కేస్ నమోదు చేశామని సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బెల్టుషాపుల్లో తనిఖీ చేయగా రూ.3,300 విలువైన మద్యం లభించిందన్నారు. బెల్టుషాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం అమ్మినా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

రిమాండ్‌కు ఇద్దరి తరలింపు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి, చిగురుమామిడి గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు గంజాయి కలిగి ఉన్నందున అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు చిగురుమామిడి ఎస్సై బి.రాజేశ్ తెలిపారు. శుక్రవారం చిగురుమామిడిలో మాట్లాడారు. గంజాయి వంటి చెడువ్యసనాలకు అలవాటు పడినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించినా, విక్రయించినా డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న కార్యదర్శి మహేందర్

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రత్యేక అధికారి విజయకుమార్ పంచాయతీ కార్యదర్శి కే మహేందర్ రావులు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చే గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు ఈచలివేంద్రాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు చలివేంద్రాన్ని గ్రామస్తులు రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రికార్డర్ అసిస్టెంట్ అనిత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్యాంపు ప్రారంభం

రామడుగు: మండలంలోని వెదిర జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో సమ్మర్ వాలీబాల్ బాలుర క్యాంపును శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు మచ్చ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న వినోద్‌కుమార్, సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భేతి రాజిరెడ్డి తండ్రి రిటైర్డ్ ఎంఈఓ సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శుక్రవారం పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సంజీవరెడ్డి కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీరు తీసుకునేది ఫోన్ ట్యాపింగ్ పైసలే

- విచారణలో బయటపడితే గండమే
- కాంగ్రెస్‌లో చేరేవారికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి హెచ్చరిక



మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

కరీంనగర్‌టౌన్: ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు పంపుతున్న సొమ్ముతో కార్పొరేటర్లను, ప్రజాప్రతినిధులను, నాయకులను కొనాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నరు.. ఆ డబ్బు తీసుకునేవాళ్లకు మేం చెప్పేదొక్కటే.. మీరు తీసుకునే సొమ్ము ఫోన్ ట్యాపింగ్ పైసలే.. విచారణలో బయటపడితే మీకు గండమే.. జైలుకు వెళ్లక తప్పదని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడ సంగప్ప హెచ్చరించారు. కరీంనగర్‌కు చెందిన కొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్లు చర్చ జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రధాని మోదీ నాయకత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్ల రద్దు అంటూ ఆ పార్టీ విషప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ హయంలో మంచి నీళ్లు దొరకలేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన బీసీ అయితే దేశంలో మోదీ, కరీంనగర్‌లో సంజయ్ బీసీలేనని, నువ్వు బీసీ పక్షం ఉంటావో.. ఓసీ పక్షం ఉంటావో చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు కొలగాని శ్రీనివాస్, బొమ్మ జయశ్రీ., బొంతల కల్యాణ్, కటకం లోకేశ్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు



రైతులకు భూసారపరీక్ష ఫలితాలు అందజేస్తున్న అధికారులు

ఇల్లందకుంట: భూసార పరీక్షలతో నేల పరిస్థితిని తెలుసుకొని ఫలితాల ఆధారంగా సూచించిన మోతాదులో ఎరువుల వాడటం వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని భారత సుస్థిర పత్తి యాజమాన్య సంస్థ మేనేజర్ మహేందర్ అన్నారు. మండలంలోని సీతంపేటగ్రామంలో శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్ష మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. రక్తపరీక్షల ద్వారా మనుషుల ఆరోగ్యస్థితిని ఎలా తెలుసుకుంటామో నేల పరిస్థితిని తెలుసుకోవడానికి ప్రతి రైతు భూసార పరీక్ష చేయించాలని సూచించారు. గ్రామంలోని 40 మంది రైతుల వ్యవసాయ భూమి పరీక్ష చేశామన్నారు. మిగతా గ్రామాల్లో భూసార పరీక్ష మేళా నిర్వహిస్తామన్నారు.అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రావుల రాకేశ్, కంచం అనిల్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన



జమ్మికుంట:పనులు పరిశీలిస్తున్న ఆంజనేయులు

జమ్మికుంట: మండంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కరీంనగర్ జిల్లా సెక్టోరల్ అధికారి ఆంజనేయులు శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కనీస మౌలికవసతులు, చిన్న మరమ్మతు పనులు పాఠశాలలు పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఇంజినీర్ల పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంఈవో విడుపు శ్రీనివాస్, ఇంజినీర్ వరుణ్, అసిస్టెంట్ ఇంజనీరు శ్రీకాంత్, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆకాష్, నోడల్ అధికారి పద్మ, ప్రధానోపాధ్యాయులు దేవేందర్, పూర్ణచందర్, వనమాల, వీవో అధ్యక్షలు మానస, రజిత, శిరిషతోపాటు సీఆర్పీలు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలో ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. ఆయా పాఠశాలలను శుక్రవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, సరిత, మాలతి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వివో అధ్యక్షులు సరోజ, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

- రూ.5 లక్షలు, బైక్ సీజ్



జమ్మికుంట: తనిఖీ చేస్తున్న సీఐ, కేంద్ర బలగాలు

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు శివారులోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించగా ఎటువంటి రశీదుపత్రాలు లేకుండా తీసుకుళ్తున్న నగదు స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ శ్రీనివాస్‌జీ తెలిపారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మీసాల రవి బైక్ మీద వెళ్తుండగా అతని వద్ద రూ.5 లక్షలు లభించాయని, నగదు, బైక్ సీజ్ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ. 50 వేలకు కంటే ఎక్కువగా తీసుకెళ్లే నగదుకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసేడు చెక్‌పోస్టు వద్ద...

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామ శివారులోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ వద్ద ఎంపీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పోలీసులు, ఎస్ఎస్‌టీ వాహనాలు తనిఖీ చేశారు. ఎటువంటి రశీదుపత్రాలు లేకుండా మొగుళ్లపల్లి మండలానికి చెందిన లింగంపల్లి ప్రతాప్ బైక్‌పై రూ. 80వేలు తీసుకెళ్తుండగా నగదు సీజ్ చేశామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

లాడ్జీల్లో..

జమ్మికుంట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టౌన్ సీఐ రవి ఆధ్వర్యంలో పట్టణంలోని లాడ్జిల్లో శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. లాడ్జిలో అద్దెకు దిగేవారి వివరాలు రిజిస్టార్‌లో పొందుపనచాలన్నారు. అనుమానితులు అనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కేంద్ర బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

రాణీరుద్రమపై ఫిర్యాదు

చొప్పదండి: మంత్రి పొన్నం ప్రభాకర్ పరువుకు భంగం కలిగేలా ఆరోపణలు చేసిన బీజేపీ నేత రాణిరుద్రమను వెంటనే అరెస్ట్ చేయాలని చొప్పదండి పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆధారాలుంటే నిరూపించాలని, లేదంటే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

తిమ్మాపూర్: రాణిరుద్రమదేవిపై చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ సీఐ స్వామికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు ఫిర్యాదు చేశారు. మంత్రిపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.

జమ్మికుంట: రాణి రుద్రమదేవిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు పూదరి రేణుక శివకుమార్‌గౌడ్ జమ్మికుంట టౌన్ సీఐ రవికి ఫిర్యాదు చేశారు.

పశుగ్రాసం దగ్ధం

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. వరి పంట కోసిన పొలాల్లో మంటలు చెలరేగడంతో గడ్డి పూర్తి కాలిపోయిందని, ఎలాంటి నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు.

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం షార్ట్‌సర్క్యూట్‌తో పలువురు రైతులకు చెందిన పశుగ్రాసం, పైపులు, విద్యుత్ వైర్లు కాలిబూడిదయ్యాయి. సుమారు రెండు వందల ఎకరాల్లో మంటలు వ్యాపించాయి.